క్లుప్తంగా

ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

చింతకాని: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని కొదుమూరు, నేరడ గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం



కలెక్టర్ గౌతమ్‌ను సన్మానిస్తున్న బ్రాహ్మణపల్లి రైతులు

బోనకల్: బ్రాహ్మణపల్లి గ్రామ రైతులు శుక్రవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌ను సన్మానించారు. గ్రామంలో ఎస్సీలకు సంబంధించిన 36ఎకరాల ఇనాం భూమి 60సంవత్సరాలుగా ఎటువంటి హక్కులు లేకుండా ఉండడంతో జెడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు విషయాన్ని రైతులతో కలసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ రైతులకు ఆ 36ఎకరాలకు పట్టాదారు పాస్‌పుస్తకాలను మంజూరు చేశారు. కార్యక్రమంలో రైతులు తాటికొండ అచ్చయ్య, జయరాజు, దావీదు, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నారుగూడెం పాఠశాలలో ఆర్ట్ ఎగ్జిబిషన్



ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ దామోదరప్రసాద్

తల్లాడ: మండంలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. 6 నుంచి పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ ఎగ్జిబిషన్‌ను మండల విద్యాశాఖాధికారి ఎస్.దామోదరప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రంగులతో కూడిన చిత్రలేఖనాలు ప్రదర్శించారు. చిత్రలేఖనంలో ఉపాధ్యాయులు మదార్, సైదులు శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.నరసింహారావు, పులి వెంకటేశ్వరరావు, ఎం.ఎం రాజకుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పాఠశాల కమిటీలు ఏర్పాటు

మధిర: ప్రభుత్వ ఆదేశాలు మేరకు మండలంలో ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత కమిషనర్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు విషయంలో పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఆ ప్రాంతంలో ఉన్న గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కమిటీ చైర్మన్‌గా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్‌గా నూతన కమిటీలను ఏర్పాటు చేశారు.

17న నూతన కమిటీ ఎన్నిక

కల్లూరు: ఖమ్మం జిల్లాలో ఉన్న మాలదాసరి సంఘం నూతన కమిటీ ఎన్నిక ఈ నెల 17న వైరాలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆవరణలో ఉదయం 10 గంటలకు జరుగుతుందని మాలదాసరి కల్లూరు పట్టణ సంయుక్త కార్యదర్శి చింతలపూడి కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాలదాసరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నివాళి



గౌరమ్మ(ఫైల్)

ముదిగొండ: మండలపరిధిలోని వల్లాపురానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ మండల ఉపాధ్యక్షుడు తాటికొండ రమేష్ తల్లి తాటికొండ గౌరమ్మ(92) శుక్రవారం మృతిచెందారు. ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు రమేష్, టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ నాగేశ్వరరావు, పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఆమె కుటుంభ సభ్యులకు వారు సానుబూతి తెలిపారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



ఎమ్మెల్యే రాగమయికి సమస్యను వివరిస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వ భూములను సర్వే చేసి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు అందించాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మద్దిశెట్టి సామేలు పలు గ్రామల ప్రజలతో కలిసి ఎమ్మెల్యే మట్టా రాగమయికి వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఆయన ఎమ్మెల్యేని కలిసి మాట్లాడారు. సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి రెవెన్యూ పరిధిలోని బుగ్గపాడు గ్రామంలో సర్వే నంబర్ 360, 361, 343 నుంచి 359 వరకు రెవెన్యూ రికార్డుల ప్రకారం 1963 నుంచి 2010 వరకు ప్రభుత్వ పోరంబోకు భూములుగా ఉన్నాయన్నారు. వీటిని ఇళ్లులేని నిరుపేదలకు కేటాయించాలన్నారు. ఈ విషయమై ఏళ్లుగా పోరాటం చేస్తున్న అధికారులు జాప్యం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సమక్షంలోనే సత్తుపల్లి తహసీల్దార్‌కు బుగ్గపాడు భూములపై జాయింట్ సర్వే నిర్వహించాలని వినతి అందించారు. స్పందించిన ఎమ్మెల్యే అటవీశాఖ డీఎఫ్‌ఓ, ఆర్డీఓ, ఫారెస్ట్ రేంజర్‌తో మాట్లాడి మూడురోజుల్లో సర్వే చేయాలని ఆదేశించడంతో ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రమేష్ నాయక్, నాగేశ్వరరావునాయక్, శ్రీనివాసరావుగౌడ్, రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, గాంధీనగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

కరుణాకర్ సేవలు అభినందనీయం..

సత్తుపల్లిటౌన్: క్రైస్తవ సమాజానికి ఎన్‌సీపీ జాతీయ పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు అలవాల కరుణాకర్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో కరుణాకర్‌ను ఘనంగా సత్కరించారు. పాస్టర్లకు నూతన వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, ఎన్‌సీపీ రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షుడు పింగళి సామేలు, కొత్తపల్లి ప్రభాకర్, దేవసహాయం, నియోజకవర్గ అధ్యక్షుడు జాన్‌మార్క్, రాజా, సుధీర్, ఏసుపాదం, ప్రసన్నకుమార్, డానియేలు, మోహన్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



కొణిజర్ల: విద్యార్థికి పరీక్ష కిట్ అందజేస్తున్న హెచ్‌ఎం అబ్రహం, ట్రస్టు చైర్మన్ పరిశ పుల్లయ్య

కొణిజర్ల/సత్తుపల్లిరూరల్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య, హెచ్‌ఎంలు డి.అబ్రహం, జయరాజు తెలిపారు. శుక్రవారం తల్లాడ జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు పరిశ పుల్లయ్య పరీక్ష సామగ్రి అందిచగా.. సత్తుపల్లిలోని గంగారం హైస్కూల్‌లో వాగ్దేవి పూర్వ విద్యార్థి సంఘం ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు అందించారు. అదే విధంగా 10 జీపీఏ సాధిస్తే రూ.5 వేలు, ట్రిపుల్ ఐటీ సాధిస్తే రూ.10వేలు అందిస్తామన్నారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహన బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ట్రెజరీ ఆఫీసర్ పసుమర్తి సుధాకర్‌రావు, పసుమర్తి శంకరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాగర్, ఎస్‌వీఎస్ మూర్తి, జనార్దనరావు, జకీరాబేగం, సురేష్ సునీత, నూర్జాహాన్ బేగం, పీడీ శ్రీనివాస్, వై.శ్రీనివాసరెడ్డి, సీహెచ్ శ్రీనివాసరావు, థామస్, ప్రభాకర్, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం



విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణలో విద్యార్థుల పాత్రపై ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ వివరించారు. అదేవిధంగా నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యాన కళాశాలలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, టగ్‌ఆఫ్‌వార్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ టి.కిరణ్, ఆర్ఐ జాని, బంగారి, మాధవి, సుభాషిణి, న్యాయవాది పిన్నబోయిన సత్యనారాయణ, విజయలక్ష్మి, రవికుమార్, మధు, కృష్ణారావు, వీరన్న, రామచంద్రరావు, సారంగపాణి పాల్గొన్నారు.

పాఠశాలలో సరస్వతీ పూజ

మధిర: పట్టణంలోని భరత్ స్కూలులో భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు సరస్వతిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాసంస్థల కరస్పాండెంట్, మధిర మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థులకు హాల్ టికెట్లు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, ఉమ, డీన్ రవీందర్ రెడ్డి, స్రవంతి, నాగరాజు, అజీమ్, పాషా, గణేష్, రమేష్, హెప్సిబా, శశికళ, రాజేశ్వరి, పద్మ, రాజ్యలక్ష్మి, స్వాతి, భాస్కర్ పాల్గొన్నారు.

ఘనంగా దుర్గామల్లేశ్వరి ఆలయ వార్షికోత్సవం

పెనుబల్లి: మండలంలోని వియంబంజర్ ఎన్‌ఎస్‌పీ కాలువ పక్కన ఉన్న దుర్గా మల్లేశ్వరి దేవాలయం 18వ వార్షికోత్సవం శుక్రవారం ఆలయ నిర్వాహకుడు యారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని తహసీల్దార్ గంటా ప్రతాప్, ఏఎస్సై సత్యనారాయణల చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మనోహర్, మాలమహానాడు రాష్ట్ర నాయకులు మేకతొట్టి కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోతురాజు ప్రతిష్ఠాపన

కారేపల్లి: కారేపల్లిలోని శ్రీపెద్దమ్మతల్లి ఆలయంలో ఫిబ్రవరి 29వ తేదీన పోతురాజు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. కాగా.. శనివారం పోతురాజు ప్రాణప్రతిష్ఠ జరిగి 16రోజులు గడిచిన సందర్భంగా.. పదహారు రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళా భక్తులు బోనాలను ప్రదర్శనగా తీసుకొచ్చి పోతురాజు, పెద్దమ్మతల్లికి సమర్పించి మొక్కులు చెల్లించారు. పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ చైర్మన్ తురక నారాయణ, కమిటీ సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

కాన్షీరాం జయంతి..

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం మాన్యశ్రీ కాన్షీరాం జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మిట్టపల్లిలో డీఎస్‌పీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డీఎస్‌పీ ఖమ్మం జిల్లా సీనియర్ కోఆర్డినేటర్ వేణు మహారాజ్, డీఎస్‌పీ జిల్లా కన్వీనర్ మేడి బసవయ్య కాన్సీరాం, త్యాగాలను పోరాట స్ఫూర్తిని వివరించారు. కార్యక్రమంలో డీఎస్‌పీ నాయకులు శివన్, మాగంటి కృష్ణయ్య, మీర్జా మహబు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆలయ ప్రతిష్ఠ వేడుకలు

వేంసూరు: మండలంలోని బీరాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆయలంలో శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి లక్ష్మణ, శీతలా పరమేశ్వరి(బొడ్రాయి), నూతన శిలాధ్వజం శిఖరం, ఆంజనేయ శివలింగ, నందీశ్వర, విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ఈ నెల 16 నుంచి 20 తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 16న మంగళతోరణ అలంకరణ, గణపతిపూజ, స్వస్తి వచనం, ప్రతిష్ఠ నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ, 17న లింగార్చన లక్ష్మీగణపతి హోమములు, 18న సామూహిక కుంకుమార్చన, 19న గోపూజ, చండీ హోమం, స్వామి వార్లధాన్య, పుష్ప, వస్త్ర శయ్యాధివాసము, 20న 10 గంటలకు విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తల్లాడ: తల్లాడ పట్టణ ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖా ఏఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వినియోదారులు సహకరించాలని కోరారు.

పెనుబల్లి ఉపకేంద్రంలో..

పెనుబల్లి: 33/11 పెనుబల్లి విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పెనుబల్లి, వియంబంజర్, రామచందర్‌రావుబంజర్, యడ్లబంజర్, రంగారావు బంజర్, సీతారామపురం, టేకులపల్లి, బయ్యన్నగూడెం, నాయకులగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులు ఇది గమనించి సహకరించాలని పెనుబల్లి విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

గుబ్బగుర్తి విద్యుత్ సబ్ స్టేషన్‌లో..

కొణిజర్ల: మండలంలోని గుబ్బగుర్తి విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు నిర్వహిస్తున్నందున శనివారం ఆ సబ్ స్టేషన్ పరిధిలోని గుబ్బగుర్తి, లక్ష్మీపురం, సింగరాయపాలెం, సిద్దిక్‌నగర్, తీగలబంజర, సాలెబంజర, విక్రమ్‌నగర్, క్రాంతినగర్, జంపాలనగర్, పెద్దరాంపురం, రామచంద్రాపురం, ఉప్పలచలక, శ్రీనివాసనగర్, గద్దలగూడెం, ఎల్‌ఎన్ నగర్ గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఎస్ స్వాతి తెలిపారు.

సభను జయప్రదం చేయండి

కొణిజర్ల: ఈ నెల 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవన్‌లో నిర్వహించే గిరిజన హక్కుల గర్జన సభను జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. శుక్రవారం కొణిజర్లలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రామ్ నాయక్ 74వ వర్ధంతిని పురస్కరించుకుని గిరిజన గర్జన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజనుల అభివృద్ధి సంక్షేమం, కోసం ఖమ్మం జిల్లాలో తక్షణమే ఐటీడీఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తేజావత్ కృష్ణకాంత్, బానోత్ హరిచంద్, తేజావత్ సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరెడ్డికి సన్మానం

తల్లాడ: మండలంలోని కొడవటిమెట్ట గ్రామంలో ఇటీవల విడుదలైన గురుకుల కళాశాలలో లెక్చరర్ ఉద్యోగం సాధించిన తల్లపురెడ్డి వెంకటరెడ్డిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. సీపీఎం ఆధ్వర్యంలో వెంకట్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, సీపీఎం నాయకులు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, రాజబోయిన సైదులు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, దూళ్ల మురళి, తల్లపురెడ్డి రమణారెడ్డి, రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ బద్దం నిర్మల పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయంలోకి ఎమ్మెల్యే



క్యాంపు కార్యాలయానికి చేరుకుంటున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దంపతులు

వైరా: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ గురువారం రాత్రి వైరాలోని తన క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించారు. గెలిచి మూడు నెలలు గడిచినా క్యాంపు కార్యాలయానికి రాని ఆయన కార్యాలయంలో కొద్దిగా వాస్తు మార్పులు చేర్పులు చేయించిన అనంతరం గురువారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేసి పాలు పొంగించి పూజలు చేశారు.

సెల్‌ఫోన్ అప్పగింత

కల్లూరు: రోడ్డుపై దొరికిన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్న వ్యక్తికి ఎస్సై షాకీర్ సమక్షంలో అప్పగించారు. మండలంలోని మర్లపాడు గ్రామానికి చెందిన పుసుపులేటి అనంత్‌కుమార్ ద్విచక్ర వాహనంపై కల్లూరు వస్తుండగా సెల్‌ఫోన్ కింద పడిపోయింది. దీని విలువ రూ.18 వేలు, పౌచ్‌లో మరో రూ.1,300 ఉన్నాయి. ఈ విషయాన్ని బాధితుడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే కల్లూరు పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి లక్కినేని రమేష్ కల్లూరు వస్తుండగా స్థానికి డీఎస్‌పీ కల్యాణ మండపం దగ్గర సెల్‌ఫోన్ దొరకడంతో బాధితుడికి ఎస్సై సమక్షంలో అందించాడు. దీంతో రమేష్‌ను పోలీసులు రమేష్‌ను అభినందించారు.

పాఠశాలలో వీడ్కోలు సమావేశం

వైరా: వైరా శాంతినగర్‌లోని న్యూ లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో పదో తరగతి స్టేట్, సీబీఎస్‌ఈ విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు డైరెక్టర్లు డాక్టర్ కాపా మురళీ కృష్ణ, కుర్రా సుమన్‌లు మాట్లాడుతూ.. జీవితంలో పాఠశాల రోజులు మాత్రమే మధుర జ్ఞాపకాలుగా మిగిలి పోతాయన్నారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఏకాగ్రతతో పరీక్ష రాసి మంచి జీపీఏ సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీ మాధ్యు, ఏఓ నరసింహారావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం విజయవంతం



కారేపల్లి: విశ్వనాథపల్లి గ్రామంలో పశువులకు టీకాలు వేస్తున్న సిబ్బంది

కల్లూరురూరల్: మండలంలోని హనుమతండా, లక్ష్మాతండా, గన్యాతండా, చిన్నకోరుకొండి గ్రామాల్లో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. కల్లూరు వెటర్నరీ డాక్టర్ మమత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 576 గేదెలు, 51 ఆవులకు గాలికుంటు టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గోపాలమిత్రలు, రైతులు పాల్గొన్నారు.

విశ్వనాథపల్లి గ్రామంలో..

కారేపల్లి: మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో నిర్వహించిన పశువైద్య శిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ పశువైద్యాధికారి ఉపేందర్, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీలతలు మాట్లాడుతూ.. మండలంలో 5 బృందాలు ఈ నెల 15నుంచి ఏప్రిల్ 15వరకు పశువులక టీకాలు వేయడం జరుగుతుందన్నారు.

గ్రామాల్లో శిలువమార్గ ప్రదర్శన



కల్లూరురూరల్: చెన్నూరులో శిలువమార్గ ప్రదర్శన చేస్తున్న భక్తులు

కల్లూరురూరల్/తల్లాడ: కల్లూరు మండలం చెన్నూరులో ఆర్‌సీఎం చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం శిలువ మార్గప్రదర్శన పుర వీధులలో జరిగింది. ఏసుప్రభు మరణ సమయంలో 14 సార్లు పాడిన పటలను స్మరించుకుంటూ బైబిల్ వాక్యాలను చదువుకుంటూ పాటలను పాడుతూ పురవీధులలో ప్రదర్శన చేశారు. అదే విధంగా తల్లాడ లూర్దుమాతా పుణ్యక్షేత్రం నుంచి గోపాలపేటలోని లూర్దు గిరి కొండల వరకు పాదయాత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు జరిగాయి. మత గురువు జోజిబాబు, లూర్దు మాత పుణ్యక్షేత్రం ఫాదర్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. పాపుల రక్షణార్థమై కల్వరి కొండలో క్రీస్తు ప్రభువు రక్తాన్ని చిందించి మరణించాడని, ఆయనను ఆదర్శంగా తీసుకుంటూ జీవిస్తూ ఉండాలని క్రైస్తవులను కోరారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ఫ్రాన్సిస్, మరియన్న, మనోజ్, సిస్టర్లు, పంతు, ఉపదేశికులు సంఘ పెద్దలు, సంఘస్తులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

గొర్రెల పెంపకందారులకు న్యాయం చేయాలి

పెనుబల్లి: గొర్రెల పెంపకం దారులైన యాదవ, కురమలకు ప్రభుత్వం న్యాయం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 18న సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి యాదవ, కురమలంతా రావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో గొర్రెల కోసం డీడీలు కట్టి వారు బి లిస్టులో ఎంపికైన వారు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లో బి లిస్టులో ఎంపికైన యాదవ, కురమలందరి బ్యాంక్ అకౌంట్‌లో రూ.2 లక్షలు వేస్తామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆ విషయంపై స్పందించడంలేదని, జిల్లాలో 11 వేల మంది రూ.50 కోట్లు డీడీలు చెల్లించి 18 నెలలుగా ఎదురు చూస్తున్నారన్నారు.

కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం



కేక్ కట్ చేస్తున్న రామనాథం, పుతుంబాక

మధిర: కాంగ్రెస్ ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేయటం పట్ల శుక్రవారం మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కమ్మ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రంగస్థల కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. కమ్మ కార్పొరేషన్ ప్రకటించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకులు వంశీ, రామారావు, వాసు, కోటేశ్వరావు, నాగార్జున, రమేష్, వెంకటేశ్వరరావు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పూలాభిషేకం..

కల్లూరు: తెలంగాణలో కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా శుక్రవారం కల్లూరులో కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంతరెడ్డి చిత్రపటానికి పూలాభిషేకం నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమ్మ సేవా సంఘం నాయకులు డాక్టర్ రాధాకృష్ణమూర్తి, కాకర్ల రంగారావు, మద్దినేని రాధాకృష్ణ, నున్నా కృష్ణయ్య, చావా శ్రీను, ఏనుగు సత్యంబాబు, జాస్తి శ్రీను, పోట్రు శ్రీనివాసరావు, బొప్పన శ్రీనాథ్, రమేష్‌బాబు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



వందనంలో భట్టివిక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చింతకాని: మండలంలోని వందనం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. వందనం – కొదుమూరు ఎత్తిపోతల పథకం రెండవ దశ నిర్మాణ పనుల కోసం రూ.35.75 కోట్లు మంజూరు చేసిన భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, అయితంరాజు, షఫీరుద్దీన్, అమీన్‌సాహెబ్, సాహెబ్, వెంకటేశ్వర్లు, అప్పిరెడ్డి, తిరపయ్య, వెంకటేశ్వర్లు, జానిమియా పాల్గొన్నారు.


బీసీ కార్పొరేషన్‌ను స్వాగతిస్తున్నాం

సత్తుపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 16కులాల కార్పొరేషన్‌లలో బీసీ కులాలకు 8 కార్పొరేషన్లు ఏర్పాటు చేయటాన్ని స్వాగతిస్తున్నామని.. అయితే జనాభా ప్రాతిపదికన 85 కార్పొరేషన్లు ఇస్తేనే న్యాయం జరుగుతుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.పుల్లారావు, రమేష్, వెంకటేశ్వర్లు, రంగారావు, శ్రీను, సత్యనారాయణ, ప్రసాద్, నర్సింహారావు, కృష్ణ, వెంకటాచారి పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడులోని శ్రీవిశ్వధర్మక్షేత్రంలో అన్నపూర్ణ అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక అభిషేక పూజలు, లలిత సహస్ర నామం, దేవి ఖడ్గమాల పారాయణాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీరాంప్రసాద్, వ్యవస్థాపకుడు ప్రసాదాచార్యులు, అర్చకులు నవీన్‌శర్మ, పవన్ భక్తులు పాల్గొన్నారు.

ఎంపీ నామా జన్మదిన వేడుకలు



వైరా: నామా జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సత్తుపల్లి/వైరా/మధిర/ఎర్రుపాలెం: ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు, బీఆర్‌ఎస్ లోక్ సభ పక్షనేత నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు శుక్రవారం సత్తుపల్లిలోని మాజీ ఎమ్మెల్యే సండ్ర క్యాంప్ కార్యాలయంలో, వైరాలో, మధిర, ఎర్రుపాలెంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఎంపీ నామాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా మధిర పట్టణంలోని వినాయకుడి గుడిలో పూజలు నిర్వహించారు. ఎర్రుపాలెంలోని స్థానిక కరుణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యుడు కట్టా కృష్ణార్జునరావు, నాయకులు డాక్టర్ కాపా మురళీ కృష్ణ, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, వెంకటేశ్వర్లు, రవి, లాల్‌మహ్మద్, మోహన్‌రావు, సురేష్, ప్రసాద్, నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, పట్టణ కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు, పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ తాళ్లూరి హరీష్ బాబు, కర్నాటి దుర్గా శ్రీనివాసరావు, కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, జెవి రెడ్డి, గద్దల రాజా, గద్దల నాని, వేల్పుల శివ, కపిలవాయి జగన్, బత్తుల శ్రీనివాసరావు, నాగులవంచ రామారావు, పరసా శ్రీనివాసరావు, అబ్దుల్ ఖురేష్, జెడ్పీటీసీ కవిత, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సాంబశివరావు, ఎంపీటీసీలు షేక్ మస్తాన్‌వలీ, సగ్గుర్తి కిశోర్, కొండెపాటి సాంబశివరావు, ఇనపనూరి భాస్కర్, కె.కాశేశ్వరరావు, దేవరకొండ రవి, బొర్రా నర్సింహారావు, నాగేశ్వరరావు, దానయ్య, తిరుపతిరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, దొడ్డా శంకర్‌రావు, రఫీ, ప్రసాద్, ఛాంద్‌పాషా, సూరిబాబు, రఘు, కృష్ణారావు, మాధురి మధు, పవన్, శ్రీను, రమేష్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.